పెన్షన్‌ల కోసం దరఖాస్తులు ఎక్కడ చేసుకోవాలి

జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి

మెదక్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: అర్హులకు పెన్షలు మంజూరు కాకపోతే పెన్షన్‌ల కోసం ఎక్క డ ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నిం చారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారికి పెన్షన్‌లు మంజూరు కాకుంటే మీ-సేవా రశీదులతో తిరిగి ధరఖాస్తులు చేసుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు సూచిస్తున్నారని, అయితే ఆన్‌లైన్‌లో ఇంత వరకు సైట్ ఓపెన్ కాలేదని గుర్తు చేశారు. అర్హులకు పెన్షలు మంజూరు కాక తికమకపడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. వ్యక్తి వయసును నిర్ధారించేందుకు రైతు భీమా కోసం ఆధార్ కార్డును, ఫించను కోసం ఓటర్ ఐడి కార్డులను ప్రామా ణికంగా తీసుకుంటూ ధ్వంద విదానాలతో ప్రభుత్వం ప్రజలతో ఆటలాడుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్ వెబ్ సైట్ ఓపెన్ అయ్యేలా చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్‌లు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

16 నుంచి ఫిజికల్ ఫిట్నెస్‌పై ఉచిత శిక్షణ : సీపీ శ్వేత

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

ఎస్ఐ. కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు రాసిన అభ్యర్థులకు ఈనెల 16 నుంచి ఫిజికల్ టెస్టులు(శారీరక దృఢత్వం)పై ఉచిత శిక్షణ ఇవ్వడం జరగుతుందని సీపీ ఎన్.శ్వేత తెలిపారు. శనివారం ఆమె మా ట్లాడుతూ రిటన్ టెస్ట్ ఎంత ముఖ్యమో ఫిజికల్ ఫిట్నెస్ టెస్టులు సైతం అంతే ముఖ్యమన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పోలీసు ఉద్యోగార్థులకు మంత్రి హరీష్‌రావు సహకారంతో ప్రిలిమినరీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యా ల, దుబ్బాక పట్టణాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పురుషులకు 1600 మీటర్స్, లాంగ్ జంప్, షాట్ పుట్ మహిళలకు 800 మీటర్స్ లాంగ్ జంప్, షాట్ పుట్ తదితర అంశాలపై నిపుణులైన పోలీసు అధికారులు, సిబ్బందితో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోని ఉద్యోగ సాధనలో ముందడుగు వేయాలని సీపీ అకాంక్షించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీకి సిద్ధం చేయాలి కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక, సీతారంపల్లి గ్రామాలలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి పంపిణీకి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం సిద్దిపేట రూ రల్ మండల పరిధిలోని చితంమడక, మాచాపూర్, సీతారాంపల్లి గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,అర్ డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమా వేశం నిర్వహించి మాట్లాడారు. అయా గ్రామాలలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లల్లో తాగునీరు, విద్యుత్, మురికి కాల్వల నిర్మాణం తదితర సౌకర్యాలను సరి చూసుకోవాల న్నారు. సమావేశంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీం దర్‌రెడ్డి, ఆర్డీఓ అనంతరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపిడిఓ, వివిధశాఖల అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

27 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు

పాఠశాలకు ఉపాధ్యాయుడు రాకపోవడంతో తాళం

ముద్దాపూర్ పాఠశాలకు తాళం వేసి ఉన్న దృశ్యం

కొండపాక, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపట్ల నిర్లక్ష్యం వహిస్తుందని సోషల్ డెమోక్రాటిక్ ఫోరం రాష్ట్ర కో అర్డినేటర్ పి.శంకర్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎగొండ స్వామి విమర్శించారు. మండల పరిధిలోని ముద్దాపూర్ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వ తరగతి వరకు 27 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలకు ఒకే ఉపాధ్యాయున్ని నియమించడంపట్ల వారు ప్రభుత్వంపై మండి పడ్డారు. ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయుడు సిద్దిపేటలో ఆడిట్‌కు వెళ్లడంతో పాఠశాలను ముసివేసి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలను ఉద్ధరిస్తున్నమని చెపుతు వాటిని ఆధ్వాన్నంగా తయారుచేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లనే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్నారని మండి పడ్డారు. ప్రైవేట పాఠశాలల్లో ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఒబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిరుపేద విద్యార్థులు చదువు తున్న ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు ఆడిట్‌కు వెళ్లడంతో విద్యార్థులు మధ్యాహ్నం వరకు అక్కడ ఆడుకొని ఇంటికి వెళ్లిపోయారని తెలిపారు. ఉపాధ్యాయుడు మధ్యాహ్న భో జన సరుకులు ఇవ్వకుండానే ఆడిట్‌కు వెళ్లడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకుండానే (పస్తులుంచి) ఇండ్లకు పంపించారని మండి పడ్డారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోనే పాఠశాలల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలోని మిగత పాఠశాలల పరిస్థితి ఎలా ఉంటుందో ఉహించుకోవచ్చన్నా రు. ఇప్పటికైన ప్రభుత్వం అ పాఠశాలకు మరికొంత మంది ఉపాధ్యాయులను నియమించి నిరుపేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్ర మంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భ్యాగరి వేణు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంఈఒ వివరణ

ఈ విషయమై ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా అక్కడున్న ఉపాధ్యా యుడు సిద్దిపేటలో ఆడిట్‌కు వెళ్లినట్లు తెలిపారు. మధ్యాహ్నం తర్వాత వేరే పాఠశాలకు చెందిన మరోక ఉపాధ్యాయున్ని అ పాఠశాలకు పంపించినట్లు వివరించారు.

కేంద్ర మంత్రిని కలిసిన తపస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్3 ప్రభాతవార్త:

తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిడ్డి ఎల్లం ఆధ్వర్యంలో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రవాసి యోజనలో భాగంగా పర్యటిస్తున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను శనివారం కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్యంగా సీపీఎస్ విధానం రద్దు చేసే అంశం రాష్ట్రాల పరిధిలోనే ఉన్నప్పటికీ రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేయడం లేదని, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు గానీ, ప్రభుత్వాలకు గానీ ఎటువంటి లాభం లేదని మంత్రికి వివరించడం జరిగింది. సీపీఎస్ రద్దు చేసి ఎన్ఎస్‌డీఎల్ నుండి వైదొలగాలని స్పష్టమైన మార్గదర్శ కాలు జారీ చేయాలని కోరడం జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆదాయ పన్ను మినహాయింపు పరిధి రూ.5,00,000 లక్షల వరకు పెంచాలని కోరడం జరిగింది. కేజీబీవీ పాఠశాలల్లో పని చేసే పీఈటీలకు, ఇతర ఉపా ధ్యాయులతో సమానంగా కనీస వేతనం చెల్లించేలా, ఉద్యోగ భద్రత కల్పించడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. మోడల్ స్కూళ్లలో పనిచే స్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మంత్రిని కోరారు. అన్ని సమస్యలను సావధానంగా విన్న మంత్రి అన్ని న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టి. తిరుపతి, సుంకరి సాయిలు, రాజు. జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండాలి

- ప్రభుత్వాస్పత్రిలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలి
- వైద్య పరికరాలన్నింటిని వినియోగంలోకి తీసుకురావాలి
జిల్లా కలెక్టర్ అధికారులకు సూచన

ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్‌ను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ శరత్

సంగారెడ్డి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడానికి వైద్యులు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ రాజర్షిషాతో కలిసి సదాశివపేటలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను సంద ర్శించారు. పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత వెజ్, నా న్‌వెజ్ మార్కెట్. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఆస్పత్రిని, పరిసరాలను కలియ తిరిగి పరిశీలించారు. ఆయా డాక్టర్ల వివరాలతో పాటు అందిస్తున్న వైద్య సేవలను అరా తీశారు. అక్కడే ఉన్న రోగులతో మాట్లాడి అసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నా రు. కొందరు డాక్టర్లు రోగులను నిలబెట్టి చికిత్స చేయ డంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణిలతో మాట్లాడు తూ ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాలు చేసుకోవడానికి, ప్రైవేట్ హస్పటల్స్‌కు వెళ్ళవద్దన్నారు. ప్రభుత్వ అసుప త్రిలో ప్రైవేటుకు దీటుగా అధునాతన వైద్య సదుపాయా లు ఉన్నాయని స్పెషలిస్టు డాక్టర్లు వైద్య సేవలు అంది స్తారని అన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రధాన్యత నివ్వాలని డాక్టర్లకు సూచించారు. వివిధ కారణాలతో డెంటల్, తదితర వైద్య పరికరాలు వినియోగించకుండా పక్కన పెట్టడంపై ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ యా పరిసరాలను వినియోగంలోకి తీసుకువచ్చి అవస రమైన రోగులకు వైద్య సేవలు అందించాలని సూచిం చారు. అసుపత్రిలో అన్ని చోట్ల డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయడంతో పాటు ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉం డేలా పారిశుద్య నిర్వాహణ జరగాలని సూపరిండెం ట్‌కు సూచించారు. ఫార్మసి రికార్డులను పరిశీలించారు. అనం తరం పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూ ర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు అందించేం దుకు వీలుగా అన్ని సదుపాయాలతో త్వరితగతిన సిద్దం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ రాజార్షిషా మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమీషనర్, ఆర్‌అండ్‌బి ఈఈ, ఎంపిడివో, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 5 నుంచి స్వచ్ఛ గురుకుల్ వారోత్సవం

జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ఈ నెల 5 నుంచి 11వ వరకు స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమం ద్వారా తె లంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల న్నింటిలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ గురుకుల విద్యాసంస్థల అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ స్వచ్ఛ గురుకల్ పోస్టర్‌ను అవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాలను పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని తెలిపారు. గురుకుల విద్యా సంస్థలలో స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించి షెడ్యూల్ ప్రకారం 5 నుం చి 11 వరకు విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, విద్యాసంస్థల పరిసరాలు, అట స్థలాలు, తరగతి గదులు, డార్మెటరీ, వంట రూమ్‌లు, హాస్టల్ గదు లు, మరుగుదొడ్లు, టీచర్ స్టాఫ్ రూంల్, లైబ్రరీలు, సైన్స్‌లా బ్‌లు, స్పోర్ట్స్‌రూమ్స్, వెల్నెస్ సెంటర్, స్టోర్ రూమ్స్ అన్నింటిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్ర పరచాలని నాటిని మొక్కలను సంరక్షించాలన్నారు. విద్యార్థులకు క్రమ తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా వి ద్యా బోధన చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యా ర్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనం అందించా లన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షి యల్ ఎడ్యుకేషన్ సొసైటీ రీజనల్ కో-అర్డినేటర్ కె.నిర్మల, జిల్లా కో-అర్డినేట్ బి.అశోక్‌బాబు, జిల్లాల లో గల 17 సాంఘీక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు, దుకాణాలు కోల్పోయే వారికి నోటీసులు ఇస్తున్న సిబ్బంది

రోడ్డు వెడల్పులో ఇళ్లు కోల్పోతున్న వారికి నోటీసులు

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: రామాయంపేట మున్సిపాలిటీలో నూతనంగా చేపడుతున్న రోడ్డు వెడల్పులో బాగంగా ఇండ్లు, దుకాణాలు కోల్పోతున్న యజమాను లను మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆదేశానుసారం మున్సి పాలిటీ అధికారులు శనివారం నాడు నోటీసులు జారీచేశారు. పట్టణం లోని మెదక్ చౌరస్తా మజీద్ రోడ్డు నుండి సుభాష్ విగ్రహం వరకు రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమాన్ని మున్సిపల్ పాలకవర్గం తీర్మానిం చింది. ఇందుకు గాను రెండు కోట్ల రూపాయల నిదులు మంజూరు కావడంతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టుందుకు గాను ఇంటి యజ మానులకు ముందుగా నోటీసులు జారీ చేశారు. కాగా రోడ్డు వెడల్పు పనుల విషయంలో ఈనెల 6వ తేది, మంగళవారం నాడు ఉదయం 10 గంటలకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయ నున్నట్లు మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ తెలిపారు. సమా వేశం మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి మరియు మున్సిపల్ పాలకవర్గంతో పాటు ఏఎంసి చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం, పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ పెద్దమనుషుల సమక్షంలో జరుగుతుం దని వివరించారు. కావున ఇండ్లు, దుకాణాలు కోల్పోయే యజమా నులు ఇట్టి సమావేశానిక తప్పకుండా హజరై, పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అలాగే వారి వారి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన తెలిపారు.

రాయిస్ చెరువు బాధిత రైతుల పరిహారమేదీ?

- రాజకీయ నాయకులు మౌనం వీడాలి
- మరో మారు దీక్షలు తప్పవంటున్న రైతులు

జిన్నారం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: కర్మాగారాలు వదులుతున్న కాలుష్యంతో పంటలు పండక, మూగజీవాలు మృత్యువాత పడటం, ప్రజల ఆరోగ్యం క్షీణిస్తుం డటంతో రైతుల నిరాహార దీక్షలకు స్పందించి పరిశ్రమల యజమానులు రైతు లకు పరిహారం ఇచ్చేందుకు అంగీకరించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివా రాల్లోకి పోతే... సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మండల పరిధిలోని రాయిస్ చెరువు కింద ఉన్న వ్యవసాయ భూముల్లోకి కర్మా గారాలు వదులుతున్న రసాయన వ్యర్థ జాలలు వస్తుండంతో పంటల దిగుబడి సగానికి సగం తగ్గిపోవడంతో రైతుల పెట్టుబడులు సైతం తిరిగి అందుకునే స్థితి లేకుండా పోయింది. గత 12 సంవత్సరాల క్రితం రైతులు, నాయకులతో కలిసి 20 రోజులకు పైగా చేసిన నిరాహార దీక్షలకు పరిశ్రమల ప్రతినిధులు స్పందించి ఏడాదికి 20 లక్షల రూపాయలను రైతులకు పరిహారంగా అందిస్తామని, ఏడాదికి ఏకరానికి 40వేల రూపాయల చొప్పున రైతులకు పరిహారంగా అందిస్తామని యాజమాన్యం బహిరంగంగా ఒప్పందం కుదర్చుకుంది. రైతులతో నాయకుల సమక్షంలో పరిహారం చెల్లింపుకు ఒప్పందం అయితే చేసుకున్నారు కాని పరిహా రం అందించిన దాఖలాలు మాత్రం లేవని చెప్పవచ్చు. కర్మాగారాలు పరిహారం చెల్లిస్తున్నాయా, చెల్లిస్తే ఎవరి ఖాతాల్లో క్రెడిట్ అవుతోందన్న అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ద కాలంగా పరిహారం చెల్లించడం పరిహాసం గా మారినా ప్రజాప్రతినిధులు కాని, నాయకులు కాని పట్టించుకోకపోవడం వెనుకాల మతలబు ఏమిటని రైతులు చర్చించుకుంటున్నారు. కర్మాగాయ యా జమాన్యం స్పందించి బకాయి పడ్డ పరిహారం వెంటనే చెల్లించాలని, యాజమా న్యం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటే మరో మారు జిన్నారం తహసీల్దార్ కార్యాల యం ముందు ధర్నా చేయాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులు మనగండ్ల నరేం దర్ హెచ్చరించారు.

ఈ నెల 14 నుండి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న జగన్

కొల్చారం, సెప్టెంబర్3 ప్రభాతవార్త: విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ 4వ మహాస భల గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లా డుతూ ఈ మహాసభల్లో మూడు రోజులు తెలంగాణలో విద్యారంగం గురించి చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారం గం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుందని, కనీసం విద్యా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్క రించకుండా తాత్సారం చేస్తుందన్నారు. దేశంలో నూతన విద్యా విధానం-2020 పేరుతో విద్యారంగాన్ని కార్పోరేట్ వర్గాలకు అప్ప జెప్పి ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేయాలని మోడీ ప్రభుత్వం ఈ విద్యా విధానం తీసుకువచ్చిందని, ఈ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని, దేశ వ్యాప్తంగా రద్దుకై జరిగే పోరాటానికి అనుబంధంగా రాష్ట్రంలో కార్యాచరణ రూపొందిస్తామ న్నారు. ఈ అంశాలను ప్రధానంగా మహాసభల్లో చర్చించి తీర్మాణాలు రూపొందించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ మండల నాయకులు వేణు, బాలికల కళాశాల కన్వీనర్ అపర్ణ, విద్యార్థులు నికిత, భార్గవి, రోజా, రక్షిత, భవాని, నవ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

మెదక్ పట్టణంలో..

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ 4వ మహాసభల గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేట స్వచ్ఛ బడి చాలా బాగుంది

స్వచ్ఛ బడిని సందర్శించిన సెంట్స్ ఫ్రాన్సిస్ మహిళ కళాశాల బృందం

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని స్వచ్ఛ బడిని హైదరాబాద్ బేగంపేటకు చెందిన సెంట్స్ ఫ్రాన్సిస్ మహిళ కళాశాల బృందం శనివారం సందర్శించారు. స్వచ్ఛ బడిని చూసి సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థులు స్వచ్ఛ బడిలోని కంపోస్టు తయారీ వివిధ రకాల చెట్లు, పరిసరా ప్రాంతాలను పరిశీలించారు. స్వచ్ఛ బడి ప్రాధాన్యతను పేపర్‌లో చదివమని తప్పకుండా స్వచ్ఛ బడిని సందర్శించాలని ఇక్కడికి వచ్చామని విద్యార్థులు తెలిపారు. ప్రత్యేక్షంగా స్వచ్ఛ బడిని చూడడం అనందంగా ఉందన్నారు. సిద్దిపేట పట్టణం అందంగా ఉందని రోడ్లకు ఇరువైపులా చెట్ల పెంపకం చాలా బాగుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీష్‌రావు కృషితోనే స్వచ్ఛ బడిని ఎంతో మంది వచ్చి సందర్శిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని ప్రజలందరూ తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు అందిస్తారని తెలిపారు. పట్టణ ప్రజలు, సిబ్బంది సహకారంతోనే పట్టణం రాష్ట్రంలో అన్నింటిలో అదర్శంగా నిలుస్తుందన్నారు. సిద్దిపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. స్వచ్ఛ బడిలో డిజిటల్ క్లాస్‌ల ద్వారా కౌన్సిలర్ దీప్తినాగరాజు విద్యార్థులకు సమాచారాన్ని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల బృందం బుస్సాపూర్ కంపోస్టు యార్డు, బయోగ్యాస్ తయారీ విధానం, కోమటిచెరువును సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు ధనలక్ష్మీ, అనిల్ ఈసీఓ, శానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో విద్యార్థి మృతి

చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

తల్లితండ్రులు మందలించారని మనస్థాపంతో విద్యార్థి మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం కొండాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్ కోండాపూర్ గ్రామానికి చెందిన స్వరూప,శేఖర్ గౌడ్ దంప తులకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు వంశిలు ఉన్నారు. కూతుళ్ల పెళ్లిల్లు కాగా కుమారుడు వంశి(18) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ ఖాళీగా ఇంటి వద్ద తిరుగుతున్న వంశీని తల్లితం డ్రులు ఎదైన పని చేసుకోవాలని మందలించడంతో గత నెల ఆగస్టు 26 తేది నాడు పొలాలకు చల్లే గుర్తు తెలియని మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే మెదక్‌లోని ఒక ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మెరకు భాగ్య నగరంలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పోందుతూ శనివారం మృతి చెందాడు. తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభా ష్ గౌడ్ తెలిపారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

జిల్లా మహిళా అధ్యక్షురాలు ముండ్రాతి రజిత

గజ్వేల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): తెలంగాణ వికలాంగుల వేదిక సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ముండ్రాతి రజితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గజ్వేల్ మండలం బెజు గామ గ్రామానికి చెందిన ముండ్రాతి రజితకు వికలాంగుల వేదిక అధ్యక్షురాలిగా నియామకపత్రం అందించారు. ఈ సం దర్భంగా ముండ్రాతి రజిత మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రతి పథకాన్ని మారుమూల ప్రాంత దివ్యాంగులకు సైతం అందిస్తూ, దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నుకున్న తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు బొట్ల సుమతి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికి బూస్టర్ డోస్ టీకా

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: రామాయంపేట మున్సిపాలిటీలో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ బూస్టర్ డోస్ టీకా వేస్తున్నారు. కరోనా మహమ్మారి ఇంకా ప్రజలను ఇబ్బంది పెడుతున్న దృష్యా మూడవ విడత టీకా తప్పకుండా వేయించుకోవాలని వైద్య, ఆరోగ్య సిబ్బంది సూచిస్తున్నారు. శనివారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులో వైద్య సిబ్బంది ప్రజలకు బూస్టర్ డోస్ టీకా వేశారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు. మొదటి, రెండవ విడత కోవిడ్ టీకాలు వేయించుకున్నవారు. తప్పకుండా బూస్టర్ డోస్ వేయించుకోవాలని సూచించారు.ఏఎన్ఎంలు డి. పద్మ, లక్ష్మి, ఆశా వర్కర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ భవనం ప్రారంభోత్సవానికి రావాలి

ఎమ్మెల్యేను కలిసి సన్మానం చేసిన దృశ్యం

రామాయంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం ప్రారంభో త్సవానికి సొసైటీ చైర్మెన్ బాదె చంద్రంతో పాటు పాలక వర్గం సభ్యులు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని ఆహ్వానించారు. శనివారం నాడు వారు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గృహంలో కలిసి ఆమెను శాలువాతో సన్మానించి సొసైటీ నూతన భవన ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని కలిసిన వారిలో సొసైటీ డైరెక్టర్‌లు పోచమ్మల ఐలయ్య, గంగేరి నర్సింలు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు లద్ద నర్సింలు, నరేందర్ ఉన్నారు.

సుతార్‌పల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: సుతార్‌పల్లిలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట వారి ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రాగి సంధ్య ఉమామహేశ్వర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంకు 120 మంది పేషంట్లు రావడం జరిగిందని హాస్పిటల్ పి ఆర్ ఓ లు పవన్, సాయికుమార్ తెలిపారు. వీరికి నిపుణులైన డాక్టర్ మౌనిక, డాక్టర్ హరిశ్చంద్రలు పరీక్షలు నిర్వహించి, రోగులకు అవసరమైన సుమారు 26వేల రూపాయల విలువైన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. కాగా శస్త్ర చికిత్సలు అవసరమున్న 20 మంది పేషేంట్స్‌ను తమ హాస్పిటల్‌కు తీసుకెళ్లి, ఉచితంగా ఆపరేషన్‌లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, లయన్స్‌క్లబ్ కోశాధికారి పులబోయిన నాగరాజు, ప్రోగ్రాం చైర్మెన్ లయన్ బి. నాగరాజు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై సెమినార్

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: రామాయంపేట పట్టణంలోని స్నేహ జూనియర్ కళాశాలలో శనివారం నాడు సమాచార హక్కు చట్టం గురించి సెమినార్ నిర్వహించారు. స్నేహ విద్యా సంస్థల కరస్పాండెంట్ వలిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సెమినార్‌లో మాజీ న్యాయమూర్తి ఎం. ఐ.సలీం, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్, న్యాయవాది ఇ.కె. శ్రీనివాస్‌రావు, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ మరియు న్యాయవాది పి. విఠల్‌లు విద్యార్థులకు సమాచార హక్కు చట్టం యొక్క ప్రాముఖ్యత గురించి క్షుణ్ణంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకులు పోలీస్ దేవేందర్, గోపాల్, చారి, నరేష్, సూర్య, సిబ్బంది నాగరాజు, అజర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కొమురవెల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : కొమురవెల్లి గ్రామానికి చెందిన కడెం మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని సర్పంచ్ సార్ల లతా కిష్టయ్య పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో కడెం కొండయ్య, కడెం మల్లేశం, కరుణాకర్, ఏర్పుల నరసయ్య, లింగంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరమైన గుంతలు పూడ్పిచిన సీఐ

గుంతలు పూడ్చుతున్న సీఐ కిరణ్,సర్పంచ్ రమేష్

హుస్నాబాద్,సెప్టెంబరు 3,ప్రభాతవార్త

హుస్నాబాద్ నుండి సిద్దిపేట ప్రధాన రహదారిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో గుంతలు గమనించిన హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ శనివారం రోజున హుస్నాబాద్ మండలంలోని పందిల్ల రేణుక ఎల్లమ్మ వాగు నుండి పందిల్ల శివారు వరకు ఉన్న గుంతలలో సిమెంట్ కంకరను గుంతలో పోసి ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రధాన రహదారిపై ఉన్న గుంతలు పూడ్చినట్లు తెలిపారు.ఈ గుంతలు పూడ్చేందుకు ముందుకు వచ్చిన పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్ బృందాన్ని సీఐ కిరణ్ అభినందించారు.

సీఐని కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు

హుస్నాబాద్ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎర్రల కిరణ్‌ను శనివారం రోజున తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెప్పాల ప్రాకాష్,రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.సీఐని కలిసిన వారిలో అంబేద్కర్ సంఘం కరీంనగర్ జిల్లా బాధ్యులు పొన్నాల వినోద్‌కుమార్, జగదీశ్,ఎల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

హుస్నాబాద్,సెప్టెంబరు03,ప్రభాతవార్త

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బంజేరుపల్లి గ్రామంలో శనివారం రోజున చోటుచే సుకుంది. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం బంజేరుపల్లి గ్రామా నికి చెందిన దేశవేని కొమురయ్య 85 గత కొద్ది రోజులుగా అనారోగ్యా నికి గురై బాదపడుతూ మనస్థాపం చెంది శుక్రవారం రోజున సాయం త్రం పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం నమిత్తం ఆసుపత్రికి తరలిం చగా శనివారం రోజున చనిపోయాడని మృతుని కోడలు దేశవేని స్వరూ ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ప్రభుత్వం మెదక్ అభివృద్ధికి ఒరగబెట్టిందేమీ లేదు

-మెదక్ అభివృద్ధిపై మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు చర్యకు సిద్ధమా? : జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీనివాస్

మెదక్ అర్బన్, సెప్టెంబర్2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెదక్ ఇనయోజకవర్గ అభివృద్ధికి ఒరగబెట్టిందేమీ లేదని, కేంద్ర ప్రభుత్వ నిధులతో కొబ్బరికాయలు కొట్టి తాము మంజూరు చేసినట్లు మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు చెప్పుకోవడం సిగ్గుచేటని, ఈ విషయంలో మెదక్‌లోని రాందాస్ చౌరస్తాలో చర్చకు తాము సిద్ధమని మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం మెదక్ రైల్వే లైన్‌కు కోటి రూపాయల నిధులు మంజూరు చేసిందని, వాటిని తమ ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పి కొబ్బరికాయలు కొట్టి పండగలు చేసుకుంటున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. దీంతో పాటు మెదక్ పట్టణంలోని స్టేడియంలో సింథటిక్ ట్రాక్‌కే కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.7 కోట్లు మంజూరు చేసేవ కేవలం పరిశీలించేందుకు వస్తున్నారని మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు అదే రోజు ప్రారంభించడం వారి విజ్ఞతను తెలియజేస్తుందని అన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి ఎనిమిదేళ్లలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది తప్పితే సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, మంత్రి ప్రాతినిధ్య వహిస్తున్న సిద్ధిపేట స్థాయిలో ఉందా అని, ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీని, తమ నాయకులను, కార్యకర్తలను విమర్శించే అర్హత మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలతో పాటు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు

సమావేశంలో మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

ఏమాత్రం లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పట్టణంలోని పిట్లం చెరువు, గోసముద్రం చెరువులను మినీ ట్యాంక్‌బండ్ చేస్తానని చెప్పి ఆ విషయాన్ని గాలికి వదిలేశారని, అలాగే మెదక్‌కు రింగు రోడుడన అంటూ ప్రజలను మభ్యపెట్టే మాటలు చెబుతున్నారు తప్ప అభివద్ధి చేసిందేమీ లేదన్నారు. మెదక్ అభివృద్ధిలో వెనుకబడటానికి ముమ్మాటికీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కారణమని, ఈ విషయంలో మెదక్ పట్టణం నడి బొడ్డున రాందాస్ చౌరస్తాలో చర్చకు మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమా వేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బాల య్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ కుమార్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉదయ్ కిరణ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

పింఛన్లను పంపణీ చేస్తున్న దృశ్యం

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

టేక్మాల్,సెప్టెంబరు 3 ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ద్వేయమని.. అసరాతోనే అందరిని అదరిస్తాం అందుకుంటామని అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతికిరణ్ అన్నారు. శనివారం టేక్మాల్ రైతు వేదికలో ఆసరా కొత్త పెంషన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చూట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఆసరాతో అందరికి పెద్దదిక్కుగా మారిందన్నారు. గత మూడేళ్లుగా ఎదురు చూస్తున్న వారికి ఆసరా పించన్లు అందిచడం జరుగుతుందున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీల కతీయుతంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం దళితబంద్‌కింద మంజూరైన యూనిట్లను ఆయన ప్రారంబించారు. ఎంపిటీసీ వాణి ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటో కాల్ పాటించడం లేదని అమె మండి పడ్డారు. ఎంపిడిఓ లక్ష్మి, ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న, ఎంపిపి ఉపాధ్యక్షురాలు మంజుల, జడ్పీ జిల్లా కో అప్షన్ యూసుఫ్, మండల కో అప్షన్ మజర్, మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప, సింగిల్ విండో చైర్మెన్ యశ్వం త్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అవినాష్, నాయకులు సిద్దయ్య బాస్కర్, సర్పంచ్‌లు ఎంపిటీసీలున్నారు.

ఎమ్మెల్యే విఆర్ఎల వినతి

అందోల్ శాసన సభ్యులు క్రాంతికిరణ్‌కు టేక్మాల్ మండల విఆర్ఎలు సమస్యలను పరిష్కరించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాధక్రిష్ణగౌడ్, మండల నాయకులు లింగం. భూమయ్య, జనార్ధన్‌రెడ్డి, వీరేశం, సక్కుబాయి, నిర్మాల, లక్ష్మీలున్నారు.

రొండ మల్లారెడ్డికి డాక్టరేట్ అందజేత

డాక్టరేట్ అవార్డు అందుకుంటున్న రొండ మల్లారెడ్డి

మెదక్, సెప్టెంబర్3 ప్రభాతవార్త: ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ సంఘ సేవకులు, సామాజిక కార్యకర్త, పూడూరు గ్రామంలోని శ్రీ హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త రొండ మల్లారెడ్డి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆసియా వేదిక కల్చర్ రీసెర్చ్ సెంటర్ వారు శుక్రవారం అదే రాష్ట్రంలోని ఉసూరు నగరంలోని వేదికపై డాక్టరేట్ అవా ర్డు అందజేశారు. ఈ డాక్టరేట్ అవార్డు పురస్కారం ఫౌండర్ హైకోర్టు అడ్వకేట్ జనరల్ తమిళనాడుకు చెందిన మాలతి, డాక్టర్ నెల్లూరు ఆనందయ్య, స్వామి బస్వానందల చేతుల మీదుగా ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న రొండ మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీ ధర్మ శాస్త్ర వారి ఆశీస్సుల వలన సమాజంలో సామాజిక సేవలు అందిస్తున్నానని అన్నారు. స్వాముల వారి కృపతో మునుముందు కూడా మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు. హిందూ సమానత ధర్మాన్ని కాపాడుతూ శిష్టులను కూడా సన్మార్గంలో నడిపించే బాధ్యతగా తాను పనిచేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా తనకు అందిన పురస్కారాన్ని శ్రీ హరిహర నందన అయ్యప్ప స్వామికి అంకితం చేస్తున్నట్లు రొండ మల్లారెడ్డి అంటున్నారు.

టిఆర్ఎస్ నాయకులపై వ్యక్తి గత విమర్శలు చేయడం సరికాదు

నర్సాపూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: టిఆర్ఎస్ పార్టీ బిక్షతోనే జిల్లా పదవులు పొంది ఆపార్టీ పై, నాయకులపై వ్యక్తి గత విమర్శలు చేయడం సరికాదని, మున్సిఫల్ చైర్మన్ పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి వచ్చి గెలుపొంది చూపాలని, అప్పుడు గుర్తుకు రాని బిసి లు ఇప్పుడు గుర్తుకొచ్చారని అని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్‌లు నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ పై ప్రతి విమర్శలు చేశారు. శనివారం నాడు నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ అధికార దాహంతో పార్టీలు మారుతూ టిఆర్ఎస్ పార్టీ బిక్షతోనే జిల్లా పదవులుఅనుభవించి ఇప్పుడు అదే పార్టీని విమర్శించడం ఎంత వరకు సమంజసమన్నారు. నీకు దమ్ముంటే మున్సిఫల్ చైర్మన్ పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి రావాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ అన్నారు.గత 30 సంవత్సరాలుగా పదవీ వ్యామోహంతో సిపిఐ పార్టీ నుండి టిడిపి, టిడిపి నుండి టిఆర్ఎస్ పార్టీలోకి మారుతూ పదవులు అనుభవించినప్పుడు బిసి లు ఎందుకు గుర్తుకు రాలేదని వారు ప్రశ్నించారు. అధికార దాహంతోనే ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డిలపై వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిది కాదని చంద్రాగౌడ్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటీసి బాబ్యానాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి,నాయకులు సత్యంగౌడ్, నాగరాజుగౌడ్, సర్పంచ్ గుండె శివకుమార్,సూరారం నర్సింలు, సాగర్, రాకేవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

ఓటరు నమోదులో స్వయ సహాయక సంఘాల మహిళల భాగస్వామ్యం

అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

మెదక్ అర్బన్, సెప్టెంబర్3 ప్రభాతవార్త: ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ 2023 (ఓటరు జాబితా సవరణ) భాగంగా ఈ నెల 5 నుండి 9వ తేదీ వరకు జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో స్వయం సహాయక బృందాల మహిళలను ఓటరు నమోదు-ఆధార్ అనుసంధానంపై బూత్ లెవల్ అధికారితో సమన్వయం చేస్తూ వారిని భాగస్వామ్యం చేయనున్నట్లు అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా స్వీప్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్‌లతో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం సందీప్, అదనపు పీడీ భీమయ్య, సెర్ప్ నోడల్ అధికారి జాన్ కెన్నడీ, పీడీ మెప్మా ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

మదనానంద సరస్వతి స్వామి ఆశ్రమంలో

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మాధవానంద స్వామి ఆశీస్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం, సెప్టెంబర్3 ప్రభాతవార్త: రంగంపేట ఆశ్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామిని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి. కొల్చారం మండల పరిధలోని రంగంపేట గ్రామ శివారులోని శ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామి ఆశ్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆశ్రమ పండితులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని వేదమంత్రోచ్చరణలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవాన్ని పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, కాశీనాథ్, బండి రమష్, గోపిగారి దుర్గేష్‌గౌడ్, బిచ్చంగారి సత్యగౌడ్, గోకని సాయిలు, ఉప్పరి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘంలో మెదక్ జిల్లాకు చోటు

ఉపాధ్యక్షులుగా కల్లూరి హనుమంతరావు, ప్రచార కార్యదర్శిగా యాదగిరి

మెదక్, సెప్టెంబర్3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘంలో మెదక్ జిల్లా వాసులకు చోటు లభించింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రముఖ వ్యాపారవేత్త శివ్వంపేటకు చెందిన కల్లూరి హనుమంతరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా రామాయంపేట పట్టణానికి చెందిన దేమే యాదగిరిలు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అపెక్స్ కమిటీ కన్వీనర్ పుట్టం పురుషోత్తమరావు, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్‌లు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు, ప్రచార కార్యదర్శి యాదగిరిలు మాట్లాడుతూ మన్నూరు కాపు సంఘం బలోపేతానికి తమ శాయశక్తులా కృషి చేస్తామని వారు అన్నారు. తమ నియామకానికి కృషి చేసిన అపెక్స్ కమిటీ చైర్మన్ పురుషో త్తమరావు, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ జిల్లాకు చెందిన మన్నూరు కాపు కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని హనుమంతరావు, దేమే యాదగిరిలు అంటున్నారు.

శిశు విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు

జూనియర్ సివిల్ జడ్జిఅనిత

నర్సాపూర్,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: శిశు విక్రయాలు జరిపినట్లైతే చట్టపరమైన చర్యలు తప్పవని న్యాయమూర్తి , జూనియర్ సివిల్ జడ్జిఅనిత హెచ్చరించారు.శనివారం నాడు నర్సాపూర్ పట్టణంలోని కోర్టులో న్యాయమూర్తి , జూనియర్ సివిల్ జడ్జి అనిత విలేకరులతో మాట్లాడారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ మండల పరిదిలోని తుకారాం తండాలో 5 రోజుల శిశువును 40 వేలకు అమ్మడం జరిగిందనే విషయం మా దృష్టికి వచ్చిందన్నారు.ఈ కేసును సుమోటాగా తీసుకొని విచారించడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే బాదితులపై కేసులు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు.ఇందుకు సంబందించిన వ్యక్తుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు.ఆడ పిల్లలకు ఆస్తిలో సగబాగం ఆస్తి ఇవ్వాలనే ప్రచారంతో ఉన్న నేటికి ఆడ పిల్లలను అమ్మడం విచారకరమని అన్నారు.శిశువులను అమ్మినా కొన్నా ఇందుకు సహకరించినా వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాప అమ్మకాన్ని గుర్తించి తగు చర్యలను తీసుకున్న ఐసిడిఎస్ సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ,సిడిపిఓ హేమాబార్గవి, సూపర్ వైజర్ సరళా కుమారి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి అనిత

కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె

వెల్దుర్తి, సెప్టెంబర్3 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు తమ సమస్యల పరిష్కారానికై గత 41 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం వీఆర్ఏలు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్, అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు, వయస్సు నిండిన వారి వారసులకు ఉద్యోగాలను కల్పించాలన్నారు. వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 41వ రోజుకు చేరినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శ్రీనివాస్, పోచయ్య, యాదగిరి, రమేష్, నర్సింలు, మల్లేష్, పోచమ్మ, మల్లమ్మలతో ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో వీఆర్ఏల నిరసన

చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీఆర్ఏల మండల అధ్యక్షుడు గడ్డం మహిపాల్ డిమాండ్ చేశారు. తమ హామిలు అమలు చేయాలని వీఆర్ఏలు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న నిరవదిక సమ్మె శనివారానికి 41వ రోజుకు చెరింది. గడ్డం మైపాల్ మాట్లాడుతూ వీఆర్ఏల జితాలు పెంచాలని, 55 సంవత్సరాలు నిండి పైబడిన వారందరికి వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పద్మ, ఆనంద్, శంకర్, వీరయ్య, నర్సింలు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో వీఆర్ఏల ర్యాలీ

మెదక్, సెప్టెంబర్3 ప్రభాతవార్త: తమ డిమాండ్‌ల సాధన నిమిత్తం సమ్మె నిర్వహిస్తున్న మండల పరిధిలోని వీఆర్ఏలు 41వ రోజు సందర్భంగా శనివారం శివ్వంపేట మండల కేంద్రం నుండి మండల పరిధిలోని చంది గ్రామంలోని చండికా దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లి అమ్మవారిని వేడుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని శాఖల వారిగా తమకు కూడా పూర్తి న్యాయం చేయాలని, చండికా దేవి దయంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడం చాలా బాధగా ఉందని, తమ కుటుంబాల పరిస్థితి ఏమిటని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై ర్యాలీగా వెళ్లి అందరినీ కలుస్తూ తమ గోడును తెలియజేశారు. ముఖ్యమంత్రి ఆలోచనా విధానాలు మారి తమ సమస్యలు పరిష్కరించే విధంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షులు గెండె బాలయ్య, ఉపాధ్యక్షులు రాజిపేట తస్తయ్య, ప్రధాన కార్యదర్శి దశరథ, సభ్యులు రేణుక, శ్రీకాంత్, దుర్గేష్, మంజుల, మేఘమాల, సునిత తదితరులు ఉన్నారు.

వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**కొల్చారం, సెప్టెంబర్3 ప్ర

శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ దేవరెడ్డి

శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహిద్దాం : ఏసీపీ దేవరెడ్డి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : శాంతయుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావ్వికుండా వినాయక విగ్రహాల నిమజ్జనం చేసి కార్యక్రమం నిర్వహించి ఇతరులకు అదర్శంగా నిలుద్దామని సిద్దిపేట ఏసీపీ చల్లా దేవరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో శనివారం నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. వినాయక విగ్రహాల నిమజ్జనం ఈనెల 9లోపు పూర్తియ్యేలా మండప నిర్వహకులకు సూచించారు. నిమజ్జన సమయంలో మద్యం సేవించడం మంచి కాదన్నారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట కోమటిచెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మున్సిపల్ శాఖ అధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రెండు భారీ క్రేన్లు, రెండు చిన్న క్రేన్లుతో పాటు గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం అధికారులు కోమటిచెరువును సందర్శించి వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు అయిత బాల్‌రాజేశం, ఉమాపతి, రామేశ్వరశర్మ, సీఐలు భానుప్రసాద్, బిక్షపతి, రవికుమార్, తజ్జీమ్ కమిటీ ప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) తదితరులు పాల్గొన్నారు.

పేదింటి అడపిల్లలకు అండగా రాష్ట్ర సర్కారు : ఎమ్మెల్యే

బెజ్జంకి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : రాష్ట్రంలో పేదింటి అడపిల్లలకు అండగా రాష్ట్ర సర్కారు నిలుస్తుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండలంలోని రేగులపల్లి, కల్లెపల్లి, గూడెం, బేగంపేట, వడ్లూరు గ్రామాల్లో వేకువజామున పర్యటించి పలువురు కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కులతో పాటు చీరసారెలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, మండల కో-అప్షన్ సభ్యులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, సర్పంచ్‌లు జెల్ల ఐలయ్య, నలువాల అనిత, చింతలపల్లి సంజీవరెడ్డి, దారం లక్ష్మీ, పెండ్యాల బాపురెడ్డి, వైస్ ఎంపిపి చెలుకల సబితరాణి, నాయకులు చింతకింది శ్రీనివాస్‌గుప్తా, లక్ష్మణ్, హన్మండ్ల లక్ష్మారెడ్డి, ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శేఖర్‌బాబు, శ్రీనివాస్, మోహన్, దీటి రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

తహసీల్దార్‌కు పూల బొకే అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

మర్కుక్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): మర్కుక్ మండల తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భవానిని మండల ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూసుఫ్‌ఖాన్‌పల్లి-గంగాపూర్ సర్పంచ్ గడ్డం ప్రసాద్, భవానందపూర్ మాజీ సర్పంచ్ కర్ణాకర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గీతరాంరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిలు తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించారు. అలాగే మర్కుక్ గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్వామిముదిరాజ్‌తో పాటు పలువురు తహసీల్దార్‌ను కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపారు.

ప్రహరి గోడ నిర్మాణానికి శంఖుస్థాపన

అమీన్‌పూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయ భూముల పరిరక్షణ కోసం కోటి 30లక్షల రూపాయలతో చేపట్టనున్న ప్రహరి గోడ నిర్మాణ పనులను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శంఖుస్థాపన చేశారు. మున్సిపాలిటీకి తలమానికంగా నిలుస్తున్న ఆలయ అభివృద్ధి అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ తులసిరెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికను పాఠశాలలో చేర్పించిన మండల విద్యాధికారి

సంగారెడ్డి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: సదాశివపేట మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన పడకంటి రూప తండ్రి ప్రభాకర్, తల్లి అనిత గ్రామంలో 7వ తరగతి పూర్తి చేసి ఇంటి వద్ద తల్లిదండ్రులకు సహాయం చేస్తూ ఏ పాఠశాలలో చేరలేదు. దగ్గరలో పాఠశాల లేకపోవడంతో తల్లిదండ్రులకు చదువు విలువ తెలియకపోవడం రూప బడిబయట ఉండిపోయింది. సిఆర్‌పి నాగరత్నం ద్వారా మండల విద్యాధికారి అంజయ్య విషయం తెలుసుకుని తల్లిదండ్రులకు, బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి శనివారం సదాశివపేటలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 8వ తరగతిలో చేర్పించి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను అందజేశారు. సదాశివపేట మండలంలో 6నుండి 14సంవత్సరాల బాలికలందరు బడిలో ఉండాలన్నారు. ఈ కార్య కమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారిణి విజయలక్ష్మి, సిఆర్‌పిలు రాజేశ్వర్, నాగతర్నం, తరగతి ఉపాధ్యాయురాలు ఉజ్వల పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

గజ్వేల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన తల్లిదండ్రులు విద్యార్థులు 150 మందికి నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉమాశశి మాట్లాడుతూ చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు వారు గతకొన్ని సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఇంకా ఇలాంటి సేవలు ఎన్నో చేయాలని అభిలాషించారు. గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారధిరాజు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కోశాధికారి తలకొక్కుల దుర్గాప్రసాద్, కార్యదర్శి మధుసూ దన్, 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి, ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు రుక్మిణి, సంగీత, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, కొత్త శేఖర్‌గుప్త, యూసుఫ్, షరీఫ్, దేవులపల్లి రాజారాం, న్యాయవాది ఎన్నెల్లి స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

సితారతో కలిసి టీవీ షోలో కనిపించనున్న సూపర్ స్టార్ మహేష్‌బాబు

రెండు బ్లాక్ బస్టర్ లాంచ్ ఎపిసోడ్స్ ద్వారా 10 కంటెస్టెంట్ జోడీలను వీక్షకులకు పరిచయం చేసి జీ తెలుగు చానల్ ఇప్పుడు కాంపిటీషన్ ఫేస్‌ను మునుపెన్నడూలేని విధంగా ప్రారంభించనుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు కాంపిటీషన్ ఫేస్ ను ఫ్లాగ్‌ఆఫ్ చేయబోతుండగా తన కుమార్తె సితారతో కలిసి మొదటిసారి ఒక రియా లిటీషోలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 4 ఆదివారం రాత్రి 9గంటలకు ప్రసారమ య్యే డాన్స్ ఇండియా డాన్స్ ఎపిసోడ్‌ని చూడాల్సిందే.

అర్హులైన ప్రతీ ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తాం

దసరాలోపు గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త : నియోజనవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తగా మంజూరైన ఆసరా పింన్షన్ల మంజూరు పత్రాలతో పాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 50లక్షల మందికి ఆసరా పించన్లు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 57 సంవత్సరాలు నిండిన వారందరికి 2016రూ పెన్షన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా అర్హత ఉండి పించన్ మంజూరు కాని వారు ఈ నెల 31వ తేదీలోపు నూతన పిన్షన్‌లకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హుస్నాబాద్ పట్టణంలోన ఎల్లమ్మ చెరువు కట్టను సిద్దిపేటలోని కోమటి చెరువు లా అభివృద్ధి చేస్తామని అందులో బోటింగ్ సదుపాయం సైతం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇక గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితుల విషయానికి వస్తే రాష్ట్రంలో ఎవ్వరికి ఇవ్వని విధంగా ఒక్క ఎకరానికి 15లక్షల రూపాయలు నష్టపరిహారం ఇస్తున్నామని, నిర్వాసితులందరికీ ప్రభుత్వం నుండి అందాల్సిన యనష్ట పరిహారం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ లో ఉన్న కేసు త్వరలోనే పరిష్కారం అవుతుందని, వచ్చే దసర నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామన్నారు. అంతకు ముందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అక్కన్నపేట మండలానికి చెందిన 26 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, జడ్పి వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవిందర్, భాగ్యరెడ్డి, చిత్తారి పద్మ రవిందర్, దొడ్డి శ్రీనివాస్, గోవింద రవి, బొల్లి కల్పన శ్రీనివాస్, మ్యాదరబోయిన వేణుయాదవ్, బొజ్జ హరీష్, భూక్య సరోజన, వల్లపు రాజు, మిర్యాల రమేష్, పున్న లావణ్యసది, నేషనల్ కోఆపరేటీవ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, మార్కెట్ చైర్మెన్ కాసర్ల అశోక్‌బాబు, హుస్నాబాద్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, తహశీల్దార్ గియాస్ ఉన్సిసా బేగం, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య, డిప్యూటి తహశీల్దార్ మహేష్, అక్కన్నపేట తహశీల్దార్ వేణుగోపాల్‌రావు, హుస్నాబాద్ ఎలక్షన్ డిటి అశోక్, గిర్ధావర్ రాములుతో పాటు అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మి భీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెనరు సాంబరాజు, కోహెడ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే

ఆసరాతో అండగా నిలుస్తున్న తెలంగాణ సర్కార్

అంబేద్కర్‌సంఘం మండల అధ్యక్షులు వేల్పుల కిష్టయ్య

ఆసరా ఫించన్లతో అండగా అర్హులైన వారందరికి తెలంగాణ ప్రభుత్వం తోడుగా నిలుస్తూ ధైర్యాన్ని ఇస్తోందని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వేల్పుల కిష్టయ్య తన సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్రంలో నూతనంగా ఫించన్లు కేటాయించడం పట్ల తన హర్షం వెలిబుచ్చారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కళాకారులు

గజ్వేల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని 4వ వార్డుకు చెందిన గుండ్ర బాబు అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న సాంస్కృతిక సారధి కళాకారులు ఎల్ల సిద్ధులు, స్వప్న, మల్లేష్, సోమ నరేష్, డప్పు ప్రశాంత్, డప్పు లక్ష్మణ్, రాజేందర్‌లు గుండ్ర బాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కళాకారుడు గుండ్ర బాబు మృతిచెందడం బాధాకరమన్నారు. అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

-మున్సిపల్ కోర్టు సివిల్ జడ్జి ప్రియాంక

గజ్వేల్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని మండల లీగల్ సర్వీస్ కమిటి చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.ప్రియాంక, సిద్దిపేట కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమాలు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ కోర్టు ఆవరణలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.ప్రియాంక, సిద్దిపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమాలు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని పిలుపునిచ్చారు. మద్యం తాగి వాహనం నడిపితే చట్టరీత్యా నేరమని, మైనర్లకు వాహనం ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రాణాలకు హెల్మెట్ రక్షణగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్క వాహనానికి ఇన్సూరెన్స్ కలిగివుండాలని, అనుకోకుండా ప్రమాదం సంభవించినప్పుడు కుటుంబానికి ఆర్థికంగా ఉపయోగపడుతుందన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణం చేయకూడదని, వాహనదారునికి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలని, వాల్ పోస్టర్‌లు, బ్యానర్ల ద్వారా ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్థసారధిరాజు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, సమాజ సేవకులు దేశబోయిని నర్సింలు, ట్రాఫిక్ సిఐ తిరుపతి, న్యాయవాధులు వనం భాస్కర్, శ్రీనివాస్, నర్సింహ్మాచారి, సుదర్శన్, ఎల్లం, నరేష్‌చారి, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహ్మాచారి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓంకార్‌కు రాష్ట్ర స్థాయి, ఆర్‌కెకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

మర్కుక్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): చేసిన సేవ ఎప్పుడూ వృధా పోదు అంటారు పెద్దలు వాస్తవమే... ఏళ్ళ కొద్ది చేసిన సేవకు నేడు మన ఆత్మీయులు, ప్రపంచాన్ని పరిచయం చేసే పంతుళ్ళు... మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ రాష్ట్ర స్థాయికి, తోటి ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయం. ప్రపంచాన్ని చదివిన పంతుళ్ళలో, ప్రపంచాన్ని పరిచయం చేసే పాత్రికేయులు తోడు ఉంటే ఇలాంటి అవార్డులు రావడం పెద్ద కష్టమేమీ కాదనుకుంటారు. జీతం కోసం పనిచేసే పంతుళ్ళు కాకుండా జీవితాల కోసం పనిచేసే పంతుళ్ళు అని నేడు నిరూపించడం తోటి ఉపాధ్యాయులకు ఆదర్శం. నాడు మూతపడే అంగడికిష్టాపూర్ పాఠశాలను నేడు రాష్ట్రస్థాయికి తీసుకెళ్ళిన ఓంకార్ నాదంకు, తోడు నిలిచి గెలిచిన ఆర్‌కె సార్‌లకు అంగడికిష్టాపూర్ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ పాఠశాలను అన్ని విధాలా ఆదుకొని నేడు రాష్ట్రస్థాయికి గుర్తింపు వచ్చేలా మన ఉపాధ్యాయులు పనిచేయడం వారికి ఉత్తమ అవార్డులు దక్కడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గ్రామ ప్రజల పక్షాన పాఠశాల రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పదవి చేపట్టాక పేద ప్రజలకు సిఎం సహాయనిధి నుండి పెద్దమొత్తంలో సహాయం అందుతూ అండగా నిలుస్తుందని ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్, జగదేవ్‌పూర్, తీగుల్‌నర్సాపూర్, ఇటిక్యాల, వట్టిపల్లి, లింగారెడ్డిపల్లి, బిజివెంకటాపూర్, పలుగుగడ్డ గ్రామాలకు సంబంధించిన బాధితులు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఎక్కువ మొత్తంలో ఖర్చు కాగా ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి సహకారంతో సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. కాగా శనివారం బాధితులకు సంబంధించిన రూ.7 లక్షల 79,500 చెక్కులను మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి జగదేవ్‌పూర్ మండల ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల రైతుబంధు కో-ఆర్డినేటర్ బట్టు సుధాకర్‌రెడ్డి, తీగుల్ గ్రామ రైతుబంధు అధ్యక్షుడు ఉప్పల అశోక్, పలుగుగడ్డ గ్రామ సర్పంచ్ శ్రీపతిరాజేశ్వరిరవి, మండల తెరాస పార్టీ అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్‌ముదిరాజ్, తెరాస నాయకులు బట్టు ఎల్లారెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ నియామకాల్లో రిజర్వేషన్లను కొనసాగించాలి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త): ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాల్లో రిజర్వేషన్ల తొలగింపును ఖండిస్తున్నామని బహుజన సమాజ్ పార్టీ నాయకుడు నవీన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైనటువంటి రిజర్వేషన్లను తుంగలో తొక్కే ప్రయత్నంలో భాగంగా ఇటీవల చేపట్టిన పోలీస్ నియామకాల్లో రిజర్వేషన్లు తొలగించి బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, మైనార్టీలను మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగాల్లోకి రాకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. రిజర్వేషన్లలో పూర్వ పద్ధతినే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో రాజ్యాంగబద్ధంగా పాలన జరగాలంటే కేవలం బిఎస్పీతోనే సాధ్యపడుతుందని తెలిపారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్‌గా అంజన్న

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : తెలంగాణ అంబేద్కర్ సంఘం సిద్దిపేట జిల్లా కన్వీనర్‌గా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన జేరిపోతుల అంజన్నను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం ప్రగతిశీల సామాజిక ఉద్యమాలు నిర్వహించిన అనుభవం ఉన్న కారణంగా జిల్లా బాధ్యతలు అంజన్నకు అప్పగించినట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్‌గా నియామకమైన అంజన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరుగుతున్న దాడులపై పోరాటం చేస్తామన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కస్తూర్బాగాంధీ పాఠశాల తనిఖీ

చిన్నకోడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామ పరిధిలోని కస్తూర్బా గాంధీ ప్రభుత్వ వసతి గృహాన్ని మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజు, ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలు శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి కీసర పాపయ్య, ఉప సర్పంచ్ మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ దేవయ్య, మైలారం గ్రామ సర్పంచ్ కాల్వ ఎల్లయ్య, గ్రామ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం : పిఎసిఎస్ చైర్మన్

కోహెడ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కు వరం లాంటిదని పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు అన్నారు. కోహెడ మండల కేంద్రానికి చెందిన పర్శయ్యకు రూ.60 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కావడంతో శనివారం లబ్దిదారునికి అందజేశారు. పేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో అరోగ్య చికిత్సలు చేయించుకోవడానికి సిఎం సహాయ నిధి ఎంతో మేలు చేస్తుందన్నారు. టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొమ్మట జగన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు, ఉపసర్పంచ్ యాద అశోక్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండ వెంకటస్వామి, మండల యువత అధ్యక్షులు జాలిగం శంకర్, టఆర్ఎస్ గ్రామ యువత అధ్యక్షులు పెసరు సుధాకర్, మాజీ వార్డు సభ్యులు బస్వరాజు రాకేష్, బైరెనేని సుకుమార్‌రావు, పెర్యాల సాగర్‌రావు, ఉల్లెంగల లింగాచారి, గడ్డం రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

జిల్లా పరిషత్ చైర్మన్‌కు వినతి పత్రం అందిస్తున్న పిఆర్‌టియు నాయకులు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : జడ్పీ జిపిఎఫ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా పిఆర్‌టియుశాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం అధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ పిఆర్‌టియు జిల్లా శాఖతో సమావేశం ఏర్పాటు చేసి సీఈఓ, డిప్యూటీ సీఈఓలతో చర్చించి పార్ట్ పైనల్ అప్లికేషన్ల విషయాన్ని అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం అమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకరావాలన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్ర భాస్కర్‌రెడ్డి, అస లక్ష్మణ్, కత్తుల బాపురెడ్డి, ఎర్ర పార్థసారథి, పంతం నరేష్, జిల్లా పరిషత్ సీఈఓ డిప్యూటీ సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాజ్‌కుమార్

దౌల్తాబాద్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన చిందం రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఉన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మున్నూరు కాను కుల సంఘానికి సంబ

మొక్కలు నాటుతున్న హెచ్ఎండిఏ డైరెక్టర్ ప్రభాకర్

మొక్కలు నాటిన హెచ్ఎండిఏ అధికారులు

చౌటకూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: మండల పరిధిలోని 161వ జాతీయ రహదారి ఇరుపక్కల మొక్కలు నాటేందుకు హెచ్ఎండిఏ అధికారులు శ్రీకారం చుట్టారు. శనివారం హెచ్ఎండిఏ అధికారులు రోడ్డుకు ఇరువైపుల పూలమొక్కలతో పాటు పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ డైరెక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రహదారికి ఇరువైపుల నాటిన ప్రతిమొక్క ఎదిగేలా సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏడి రాములు,ఫారెస్ట్ రేంజ్ ఆధికారి వీరేశం, హెచ్ఎండిఏ మేనేజర్ అమృత ఉన్నారు.

పాము కాటుకు యువకుడి మృతి

చౌటకూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: పాము కాటుకు యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కొర్పల్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... కొర్పల్ గ్రామానికి చెందిన తలారి శివకుమార్ (25)ను ఉదయం పాము కాటు వేసింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శివకుమార్ పరిస్థితి విషమిస్తుండటంతో హైద్రాబాద్‌లోని సిటిజన్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో శివకుమార్ తిరిగిరాని లోకాలకు చేరిపోయినట్లు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు నరసింహారెడ్డి, ముకుంద్‌లు తెలిపారు. శనివారం సాయంత్రం గ్రామంలో శివకుమార్‌కు కన్నీటి వీడ్కోలు పలికినట్లు వారు పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

ఆసరా పెన్షన్ ప్రొసిడింగ్స్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన 1142 లబ్ధిదారులకు మంజూరైన ఆసరా పెన్షన్ల ప్రొసిడింగ్ పత్రాలను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. శనివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక కార్పొరేటర్లు సింధుఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్ యాదవ్ లతో కలిసి అర్హులైన లబ్దిదారులు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ బాలయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, టీఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు గోవింద్, పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి ఎన్నిఅడ్డంకులు సృష్టించినా రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయం: ఎమ్మెల్యే

కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 3, ప్రభాతవార: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శనివారం హత్నూర మండలం మంగపూర్ సమీపంలోని ఎస్ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన షాదీముబాకర్, కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ, ఆసరా పెన్షన్‌ల దృవపత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్‌బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ నర్సింలు, హత్నూర సొసైటీ చైర్మన్ దు ర్గారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, తాహసిల్దార్ పద్మవతి, ఎంపిడివో శారదదేవి, టీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు సోహెల్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కిషోర్, దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షలు అజ్మత్ అలీ, సర్పంచ్‌ల, పార్టీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:

సంగారెడ్డి పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లా కళాశాలలో న్యాయశాస్త్రము బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రూత్ కమలిని శనివారం నాడొక ప్రకటనలో తెలియజేశారు. పార్ట్ టైం విధానంలో నియమించనున్నట్లు తెలిపారు. ఇట్టి పోస్టినకు అభ్యర్థులు న్యాయ శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. న్యాయశాస్త్రంలో పీహెచ్డీ / యూజీనెట్ / టీఎస్ఎల్ఈటీ ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు అర్హులని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీలోగా టిటిడబ్ల్యూఆర్ఎల్‌సిఎడ్డరిడావ్‌జిమెయిల్.కమ్ మెయిల్‌కు సమర్పించాలని సూచించారు.

స్వచ్ఛ గురుకులంలో పాల్గొన్న ఎంపీపీ

సిర్గాపూర్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: సిర్గాపూర్ మండల పరిధిలోని సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ స్కూల్ స్వచ్ఛ గురుకులంగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా శనివారం ఎంపీపీ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి గురుకులలాపై ప్రత్యేక చొరవ చూపి నారాయణఖేడ్‌కు గురుకుల పాఠశాలలు మంజూరు చేయించారన్నారు. విద్యార్థులకు సన్నబియ్యం, అందిస్తూ విద్యార్థులు బట్టలు మంచి భోజనం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాల్లో రూమ్‌టు రీడ్ ద్వారా గొప్ప పఠనా కార్యక్రమం

ఇండియా గెట్స్ రీడింగ్ అనే ప్రముఖ పఠనా ప్రచారకార్యక్రమంలో భాగంగా రూమ్‌టు రీడ్ ఇండియా రీడ్-ఎ-థాన్‌కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పిల్లలు తల్లిదండ్రులు కమ్యూనిటీలు ప్రభుత్వం దాతలు యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంర్నేషనల్ డెవలప్‌మెంట్ ఇతర మద్దతుదారులు సహా అన్ని భాగస్వాముల భాగస్వామంతో దేశ వ్యాప్తంగా సుదూర ప్రాంతాలకు చెరుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ సందర్భంగా రూమ్‌టు రీడ్ డిప్యూటీ కంట్రీ డైరెక్టర్ పూర్ణిమ గర్గ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రీడింగ్ క్యాంపెయిన్ రీడింగ్ ఈక్వల్స్‌పై రూపొందించబడిందన్నారు.

అప్పుల తెలంగాణగా మార్చిన ఘతన కేసీఆర్‌దే

మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్

సంగారెడ్డి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: గుమ్మడిదల మండల కేంద్రంలోని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింత యాదగిరి ఆధ్వర్యంలో కానుకుంట రోడ్డు అంబేడ్కర్ సమీపంలో టెంటు వేసి నిర్వహించిన ఒక్కరోజు నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడి గడిల శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర మహిళ మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బంగారు తెలంగాణగా అభివృద్ధిలో ముందున్న రాష్ట్రం అంటూ కల్లి బొల్లి మాటలతో పబ్బం గడుపుతున్న టీఆర్ఎస్ నాయకులకు రెండు నేషనల్ హైవేలను కలిపే కానుకుంట రోడ్డు కనిపించడం లేదా మండల కేంద్రానికి ఐదు గ్రామాల ప్రజలు నిత్యం అనేక వాహనాలు, రైతులు, ఉద్యోగాలు కొనసఇన వేల సంఖ్యలో వస్తు పోతుంటారు. అందులో టీఆర్ఎస్ నాయకులు కూడా ఉన్నారు. వారికి కనిపించడం లేదా ఈ గుంతలు మేమైన రోడ్డు అభివృద్ధి అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకునే టీఆర్ఎస్ నాయకులకు ఎంతవరకు అభివృద్ధి చేశారో దైదర్యం ఉంటే చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. నాలుగు సంవత్సరాల నుండి రెండు వరసల రహదారి కోసం నిధులు మంజూరయ్యయని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని, ఇకనైనా ప్రజలకు టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలు ప్రజలు తెలియజేస్తామని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని అబద్దాలు చెబుతూ గద్దెనెక్కిదని దళితులకు మూడు ఎకరాలు ఏమాయో? డబల్ బెడ్‌రూములు ఏమాయే? బంగారు తెలంగాణ ఏమాయే? దళితబంధు ఇలా అనేక పథకాలు చెపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి చేయని టీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డినీ తక్షణమే రాజీనామా చేయాలనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గిద్దె రాజు, మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, శ్రీనివాస్ గుప్తా, రాఘవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కావాలి ఐలయ్య, మాధవరెడ్డి, కానుకుంట ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్ గౌడ్, రాజు, రమేష్, సాయికుమార్, మాధవరెడ్డి, కృష్ణ, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టిన బీజేపీ నాయకులు

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

పీచెరాగడిలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు

జహీరాబాద్ (కోహీర్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త: కోహీర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే మాణిక్‌రావు సిసి రోడ్లు పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని మద్రి, గుర్జువాడ, రాజనెల్లి, మాచిరెడ్డిపల్లి, పీచెరాగడి గ్రామాల్లో సిడిఎఫ్ నిదులతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించడంతో పాటు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 138 గ్రామాల్లో 20లక్షల రూపాయల చొప్పున 27కోట్ల 60లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఆయా కార్యక్రమాల్లో కోహీర్ జడ్పీటిసి సభ్యులు రాందాస్, ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటి సభ్యులు బంటు రామకృష్ణ, ఎంపిపి అధ్యక్షురాలు మాధవి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కే నర్సింలు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రామకృష్ణారెడ్డి, సర్పంచులు రమేష్, సంగారెడ్డి, లచ్చమ్మ, రవికిరణ్,, ఏసురత్నం,కృష్ణ, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, సుబాంగి, నాయకులు కలీం, దశరథ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, బాబి, మ్యాతరి ఆనంద్, ఇఫ్తేకర్, అజ్మత్ రాహుల్, సాపుద్ జావిద్, సాయిలు తదితరలు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

-ఎస్ఐ విజయ్‌కుమార్

సంగారెడ్డి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సమాజిక రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని ఎస్ఐ విజయ్‌కుమార్ సూచిం చారు. శనివారం మండల కేంద్రమైన పాప్పనపేట గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు నెహ్రూ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నవయువ సేవా సంఘం గణేశ మండలి ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు (వ్యాస రచన, క్విజ్) నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎస్ఐ బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా ర్థులు తమ జీవిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, డిసిసి అధికారి ప్రతినిధి శ్రీకాంతప్ప, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిటలాక్షప్ప, నవయువ సేవా సంఘం సభ్యులు విక్రంరాజు, ఆంజనేయులు, నితీష్, సాయి ప్రశాంత్ గౌడ్, సురేందర్ సింగ్, విట్ట శ్రీనివాస్, భాస్కర్‌చారి, అభిరామ్, శివాజీ, రాజ్‌కుమార్, నిఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్: ఆర్‌సి పురం 3: ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

రామచంద్రారెడ్డినగర్ వినాయకునికి పూజలో మహిళలు

పూజలో పాల్గొన్న మహిళలు

రామచంద్రాపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం మహిళలు, పురుషులు, చిన్నారులు అందరూ కలిసికట్టుగా నవరాత్రి ఉత్సవాలను నిత్యం పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, డాన్స్, తంబోలా, ఆర్కెస్ట్రా వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ కాలనీ మొత్తం కలిసికట్టుగా వినాయకుని నిమజ్జనం వరకు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటారు. శుక్రవారం సాయంత్రం పూజా కార్యక్రమం అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం దాండియా, కోలాటంలో అందరూ పాల్గొని రాత్రి పొద్దు పోయే వరకు కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దాండియా, కోలాటంలో అందరూ పాల్గొని రాత్రి పొద్దు పోయే వరకు కార్యక్రమాలను నిర్వహించారు. దాండియా ప్రదర్శన అక్కడికి వచ్చిన వారిని ఎంతగానే మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జగన్నాథ్‌రెడ్డి, కోశాధికారి వాసుదేవ్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మాధవరెడ్డి, మధు కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిరుమల గౌడ్, సహదేవ్ గౌడ్, శ్రీనివాస్, రమేష్, ప్రతాప్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు. ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాలనీ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

వార్షిక, వారాంతపు ప్రణాళిక తరగతులు

సంగారెడ్డి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: శనివారం నాడు మునిపల్లి మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో గల ఉపాధ్యాయులకు కంకోల్ కాంప్లెక్స్ నందు 43/43 గాను ఆంగ్లము, గణితము అంశాలలో వార్షిక ప్రణాళిక, వారాంతపు ప్రణాళిక, రోజువారీ ప్రణాళిక ఒకటి నుండి ఐదు తరగతులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా పునాది అక్షరాస్యత సంఖ్యాపరిజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్) కు సంబంధించి ప్రణాళికలు హాజరు అయ్యి తయారు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో మండల విద్యాధికారి దశరథ్, ఉపాధ్యాయులను ఉద్దేశించి కాంప్లెక్స్‌లో తయారు చేసిన ప్రణాళికలను సబ్జెక్ట్ వారీగా తమ తమ పాఠశాలల్లో వినియోగించుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి కనీస సామర్థ్యాలను సాధించవలసిందిగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయసుధ, ఆర్‌ఫి సంతోషమ్మ, ఆర్‌పి మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

ఆసరా పెన్షన్ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పెన్షన్‌లతో పేదల బతుకులకు ఆసరా : ఎమ్మెల్యే

పటాన్‌చెరువు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త : పెన్షన్‌లతో పేదల బతుకులకు ఆసరాగా ఉంటుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జిహెచ్ఎంసి మల్లీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని మూడు డివిజన్లలలో 8వేల పెన్షన్‌లు, పటాన్‌చెరువు డివిజన్ పరిధిలోని 932 మందికి కొత్తగా పెన్షన్‌లు మంజూరయినట్లు ప్రకటించారు. కార్పోరేటర్ మెట్టుకుమర్ యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, డైరెక్టర్లు అశోక్, ప్రమోద్ గౌడ్, జిహెచ్ఎంసి డిప్యూటీ డైరెక్టర్ బాలయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆష్జల్, నాయకులు వెంకటేశ్ తదిరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: కార్పొరేటర్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పించడంతోపాటు, మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, సైన్స్‌ల్యాబ్‌ను శనివారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు, వైద్యంతో పాటు విద్యా రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రతి పాఠశాలలో తెలుగుతోపాటు ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. దీంతో పాటు మన ఊరు-మన బడి ద్వారా ప్రతి పాఠశాలలో మౌలికోస్తుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించమని ఇందుకు సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, మండల విద్యాశాఖ అధికారి జెమినీ కుమారి, టీఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గరుడ ప్లస్ సర్వీసు ఛార్జీలు 10 శాతం తగ్గింపు

బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ డి సుధాకర్ రావు

రామచంద్రాపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌలభ్యం, ప్రజా రవాణా సౌకర్యం వైపు ఆలోచిస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తాజాగా మరో రాయితీని ప్రకటించిందని, విజయవాడ, బెంగళూరు వెళ్లే గరుడ ప్లస్ సర్వీసు ఛార్జీలు 10 శాతం తగ్గించడం జరిగిందని బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ డి సుధాకర్ రావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ శుక్ర, ఆదివారాలు మినహా ఈ నెలాఖరు వరకు రాయితీ వర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. హైదారాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగళూరు వెళ్లే గరుడ సర్వీసులో 10 శాతం టిక్కెట్టు ఛార్జీని తగ్గించినట్లు చెప్పారు. కాగా, శుక్రవారం బెంగళూరు నుంచి హైదరాబాద్ వచ్చే ఈ సర్వీసులకు ఆదివారం రోజున హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్లే ఈ సర్వీసులకు ఈ రాయితీ ఉండదని స్పష్టం చేశారు. ఈ తగ్గింపు ఛార్జీలు ఈ నెలఖారు 30 వరకు వర్తించనున్నట్లు తెలిపారు. ఆ సర్వీసులలో 10 శాతం ఛార్జీలు తగ్గించడంతో ప్రయాణీకులకు మరింత ఆదరిస్తారని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగళూరుకు వెళ్లి వచ్చే ప్రయాణీకలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మొక్కుబడిగా సాగిన సర్వసభ్య సమావేశం

జహీరాబాద్ (మొగుడంపల్లి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంకరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు మాసాలకు ఓ మారు నిర్వహించే మండలసాధారణ సర్వసభ్య సమావేశానికి అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు ఆసక్తి కనబర్చలేకపోతున్నారు. సభలో సమస్యల పట్ల పరిష్కరించకుండానే మొక్కుబడిగా సమావేశం నిర్వహించి మమ అనిపిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. శనివారం ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రియాంకరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి మెలిసి పనులు చేసుకుంటూ మండలాన్ని అభివృద్ధి వైపు పయనించేలా చూడాలని సూచించారు. సమావేశంలో జడ్పీటిసి సభ్యులు అరుణ విజయమోహన్‌రెడ్డి, ఎంపిడిఓ మహేష్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అధ్యక్షురాలు ప్రియాంకరెడ్డి

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చౌటకూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: మండలంలోని బొమ్మరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇరువురికి శనివారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. గ్రామానికి చెందిన బొమ్మ రాజు రాములకు 35వేలు, జడవత్‌కు 60వేల రూపాయల చెక్కులను సీడిసి డైరెక్టర్ జైపాల్ నాయక్ అందచేశారు. ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఇరువురు అనారోగ్యంతో అవస్థలు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించారన్నారు. బాధిత కుటుంబాలకు శనివారం చెక్కులు అందించినట్లు జైపాల్‌నాయక్ వివరించారు.

విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

చౌటకూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: మండలంలోని శివ్వంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం యూనిఫాంలు పంపిణి చేశారు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి బట్టలు అందచేసినట్లు పాఠశాల విద్యాకమిటి చైర్మన్ కాళిదాసు పేర్కొన్నారు. పాఠశాల ఇంచార్జి ప్రదానోపాధ్యాయులు వీనాదరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

న్యాల్‌కల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: తామెదొర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల విఆర్ఏలు ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతి పత్రం అందచేశారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన విఆర్ఏలు సామూహికంగా చేరుకుని విఆర్ఏ జేఏసి జిల్లా కో-చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేశారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త: తామెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డివిజన్ పరిధిలోని విఆర్ఏలు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు విన్నవించుకున్నారు. గత 41 రోజులుగా సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరవధిక సమ్